శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంత్రి కాకాణి దంపతులు



**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి21ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనర సింహ స్వామి వారిని బుదవారం రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణీ గోవర్ధన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. కోనకు వచ్చిన కాకాణి దంపతులకు తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఆలయ డిసి కె.విజయ సాగర్ బాబు మంత్రి కాకాణీ దంపతులకు ఆల య మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి దంప తులు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్ల ఆలయా లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు,అర్చక స్వాములు వేదమంత్రాలతో కాకాణీ దంపతులుకు ఆశీర్వచనాలు ఆందజేశారు. స్వామి వారి చిత్రపతాన్ని,తీర్ధప్రసాదాలను వారికి అందిం చారు.వీరి వెంట వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచలరెడ్డి,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీం ద్రా రెడి,మాజీ పాలకమండలి సభ్యుడు నెల్లూరు శివకుమార్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి,తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా, నాయకులు బొడ్డు మదు సూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహారెడ్డి, కొప్పల లీలా మోహన్ రెడ్డి, మాలేపాటి గోపాల్ రెడ్డి, గడ్డం వెంకట రమణా రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి,బొమ్మిరెడ్డిరమణా రెడ్డి, భూపతి జయరామయ్య, పిల్లి వెంకటేశ్వర్లు, భూపతి జయరామయ్య, కయ్యూరు మురళీమోహన్‌రెడ్డి, వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి, ఎలిమినేటి రమణా రెడ్డి, కలువాయి జడ్‌పిటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డి, ఆలయ ప్రధానార్చ కుడు రామయ్య స్వామి తదితరులున్నారు.

## నిస్వార్థ సేవకులు వాలంటీర్లు - ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని విజయమహాల్ గేటు సమీపంలో గల ఎంసీఎస్ కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎండీ ఖలీల్ అహ్మద్ 3,4,5,6,7,8,9,10 డివిజన్ల వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురష్కారాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు, షీల్డ్స్ అందించి శాలు వాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం తరుపున పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ, వార్డు వాలంటీర్లు అందరికి శుభాభినందనలు తెలియజేశారు. నిస్వార్ధంగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలు అందిస్తున్న వాలంటీర్ సోదర, సోదరీమణులను అభినందించారు. మానవసేవే మాధవ సేవగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల సాధనలో కీలకభూమిక పోషిస్తున్న వాలంటీర్, సోదర, సోదరీమణులకు భవిష్యత్తులో మంచి మేలు జరుగు తుందని ఆ దిశగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంక్రాంతి అశ్విని, పోలంరెడ్డి లక్ష్మీ, ప్రత్యూష, ఓబిలి రవిచంద్ర, మద్దినేని మస్తానమ్మ, మొగళ్ళపల్లి కామాక్షిదేవి, దామవరపు రాజశేఖర్, కిన్నెర ప్రేమ్‌కుమార్, 7వ డివిజన్ ఇన్‌ఛార్జీ కిన్నెర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతాల రఘు, వంగాల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేనే ప్రత్యక్ష సాక్షి- ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామ చేసిన నేపథ్యంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధ ర్‌రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా మీడియాతో మా ట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందించిన సేవలకు నేను ఒక ప్రత్యక్ష సాక్షినని నెల్లూరు రూర ల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడిన వ్యక్తి వేమిరెడ్డి అని ఆయన అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి జైల్లో ఉన్నప్పుడు ఉప ఎన్నికలు వస్తే అన్నిటికి తెగించి పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి వేమిరెడ్డి అని తెలిపారు. 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి తర్వాత ఎంతో మంది పార్టీని వీడిన అధికారం లేని రోజుల్లో వేమిరెడ్డి అండగా నిలిచారని అన్నారు. నెల్లూరు జిల్లాలో మీ అబ్దుల్ అజీజ్ విషయంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాఘవేంద్ర రెడ్డి ఎంపిక సమయంలో ఆయన పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారన్నారు. ఇంతటి కష్టపడ్డా ఆయనకు ఇంతటి మనస్థాపం చెందే విధంగా వైఎస్సార్‌సీపీ ప్రవర్తించిందని ఆయన అన్నారు. ఈ జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎలాగైనా పార్టీ నుంచి దూరం చేయాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని జగన్ దగ్గరుండి దూరం చేయాలా అనే కుట్ర కుతంత్రాలతో చేశారన్నారు. అలా చేస్తున్న వారిని పార్టీ పెద్దలు మందలించకుండా వ్యవహారించారని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లాంటి సేవ హృదయం కలిగిన నాయకులు, మీలాంటి మంచి వ్యక్తులు ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభ్యర్ధించారు. జిల్లా ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరమని ఆయన అన్నారు.

## సర్వేపల్లిలో టీడీపీ ప్రభంజనం - సోమిరెడ్డి



**మనుబోలు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ ప్రభంజనం మొదలైందని టీడీపీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు, మాజీ వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో బుధవారం సాయంత్రం ఆ గ్రామ టీడీపీ నాయకులు మన్నెమాల భాస్కర్‌రెడ్డి, మన్నెమాల ఆదినారాయణరెడ్డి నేతృత్వంలో 120 కటుంబాలు వైకాపా వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గ్రామంలో పర్యటించి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. గ్రామానికి చెందిన బీసీలు 33, అరుంధతిలో 13, ఎస్టీలు 25, ఎస్సీలు 50 కుటుంబాలు చేరాయని చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. పేడూరు, రామదాసుకండ్రిక, గురివిందపూడిలలో వైసీపీ ఖాళీ అయిందని, ఊర్లకు ఊర్లు టీడీపీలోకి చేరుతున్నాయని చెప్పారు. టీడీపీ వాళ్ళను చేర్చుకోవడం లేదని, మనం వైసీపీ వాళ్ళనే చేర్చుకుంటున్నామని, దీనిపై రేపు మంత్రి రాద్ధాంతం చేస్తాడని చెప్పాడు. మిచౌంగ్ తుఫాన్‌లో దెబ్బతిన్న పేదలకు పరిహారం అందించడంలో వైకాపా ప్రభుత్వం, కాకాణి విఫలమయ్యారని విమర్శించారు. టీడీపీలో పేదలకు రూ.1.80 లక్షలు మంజూరు చేశామని, చంద్రబాబునాయుడు ఉచితంగా ఇసుక ఇచ్చారని సోమిరెడ్డి తెలిపారు. దారుణంగా కరెంటు బిల్లులు పెంచి పేదలను దోచేస్తుందని గుర్తు చేశారు. దేగపూడి, బండేపల్లి కాలువ నిర్మాణాల్లో నిర్మాణం పూర్తి చేసి 2024లో ఓట్లు అడుగుతానని కాకాణి చెప్పిన ఆడియోను వినిపించారు. ఈ సభలో ముందుగా జనసేన సర్వేపల్లి నాయకుడు సురేష్ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాపా ఖాళీ అయిందని, కొమ్మలపూడిలో ఊరకు ఊరు టీడీపీలో చేరిందని, ఈ సమాచారం తెలుసుకున్న కాకాణికి నిద్ర పట్టదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఈ పార్టీ చేరికల్లో మాజీ ఎంపీటీసీ కందుల పెంచిలయ్య, ఎస్సీ కాలనీలో గుండాల వేణు సమక్షంలో ఇంకా ఇతర కులాలకు చెందిన పలు కుటుంబాలు భారీ ఎత్తున సోమిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ టీడీపీ నాయకులు సమక్షంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి క్రేన్‌తో భారీ గజమాలను వేశారు. అనంతరం గ్రామంలో అడుగడుగునా సోమిరెడ్డి ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి నీరాజనాలు పట్టారు. తెనాలి బ్యాండ్, బాణసంచా శబ్దాలు, తెలుగుదేశం పార్టీ జెండాలతో గ్రామమంతా దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలోటీడీపీ మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, నూనె లక్ష్మయ్య, వద్దినేని మస్తాన్‌నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, కరియావుల మురళినాయుడు, యానాది నాయుడు, సానె వెంకటరమణయ్య, సీహెచ్ ప్రసాద్, సీహెచ్ చిట్టిబాబు, మన్నారపు రఘురామయ్య, కసిరెడ్డి సునీల్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ - ఆర్టీసి డ్రైవర్ మృతి

**ఆత్మకూరు ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త** : నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మండలం నారంపేట వద్ద రోడ్డు ప్రమా దం జరిగింది. మోటర్‌బైక్‌ను లారీఢీకొనడంతో ఆర్టీసి డ్రైవర్ అబ్దుల్ రజాక్ (50) అక్కడికక్కడే మృతిచెందాడు. ఆత్మకూరు మండలం బోయిళ్ళ చిరువెళ్ళ గ్రామానికి చెందిన అబ్దుల్‌రజాక్ ఉదయగిరి ఆర్టీసి డిపోలో విధులు నిర్వహిస్తున్నాడు. వివిధ పనుల నిమిత్తం ఆత్మకూరు కు వెళ్ళి స్వగ్రామానికి వస్తుండగా వెనుకనుండి వస్తున్న లారీ ఢీకొంది. ఈసంఘటనలో రజాక్ మృతిచెందాడు. స్కూటర్ ఢీకొన్న లారీని స్థానికులు గుర్తించి పట్టుకున్నారు. ఈమేరకు సమాచారం అందుకున్న ఆత్మకూరు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోవూరులో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కోవూరు,ఫిబ్రవరి21 ప్రభాతవార్త** : కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్.. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌తో కలసి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో పీవో, ఏపీవోలకు సంబంధించి శిక్షణ కోసం అవసరమైన గదులను నిశితంగా పరిశీలన చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఈవీఎంల స్ట్రాంగ్ రూముల కోసం గదులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కోవూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటుకు కోవూరు తహసీల్దార్ కార్యాలయాన్ని నామినేషన్ స్క్రూటినీ కోసం ఎంపీడీవో సమావేశ మందిరాన్ని కలెక్టర్ పరిశీలించి అనుకువుగా ఉండే భవనాలను ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌వో ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్ విజయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్లు జమీర్, మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## పాఠశాల నిర్మిస్తా..నాణ్యమైన విద్యనందిస్తా



నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త-వైద్యం ఈ డివిజనులో నివసించేవారందరూ చిన్నచిన్న కూలీపనులు చేసుకుని జీవించేవారని, వారి జీవ నశైలి చూస్తే జాలివేస్తోందని, వారి బిడ్డలకి నాణ్య మైన విద్యనందించి ఆయా కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకుపోయేందుకు కృషి చేస్తానని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పే ర్కొన్నాడు. బుధవారం నగరంలోని 48వ డివిజను పొర్లుకట్ట ప్రాంతంలో బాబు ష్యూరిటీ-భవిష్య త్తు గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్-స్వచ్ఛాంధ్ర పథకాలు ప్రవేశపెట్టాయని గుర్తుచేశాడు. ఈ పథకం ప్రధానోద్దేశ్యం ప్రతిఒక్కరికి మరుగుదొడ్లు ఉండాలన్నదే లక్ష్యమన్నాడు. మరుగుదొడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిచేసి ప్రజలందరూ ఆరో గ్యంగా ఉంటారన్నాడు. అలాగే సంగం నుంచి మం చినీటిని కూడా విడుదల చేస్తే ప్రజలందరూ రోగాల బారినపడరన్నాడు. అభివృద్ధి చెందిన దేశాల్లో అం డర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఉండడం వల్లే ఎక్కు వకాలం జీవిస్తున్నారని తెలిపాడు. పెండింగ్‌లో ఉ న్న పనులన్నీ పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చా డు.ఈ డివిజనులో స్కూల్‌ని ప్రారంభిస్తానని ఆయన వెల్లడించాడు. వేమిరెడ్డి రాజీనామా చేశాడని తెలిసిందని, మునుముందు ఇంకా ఎన్నోఇలాంటివి జరుగుతాయన్నాడు. అనంతరం పొర్లుకట్ట ప్రాం తంలో ఆటోకార్మికులు టీడీపీలో చేరారు. వారం దరికి టీడీపీ కండువాలను కప్పి సాదరంగా నారా యణ పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఉద్యమ భేరి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త** ఈ నెల 27వ తేదీ చలో విజయవాడకు సంబంధించి గోడ పత్రికలను జేఏసీ చైర్మన్,ఏపీ ఎన్జీజివో అసోసి యే షన్ రాష్ట్ర అధ్యక్షులు,బండి శ్రీనివాసరావు ఆవిష్క రించడం జరిగింది.ఈ ఆవిష్కణతో పాటు 14వ తేదీ నుండి జరుగుతున్నటువంటి ఉద్యోగ,ఉపా ధ్యా య,కార్మిక,పెన్షనర్ల ప్రయోజనాలను కాపాడుల కోసం జరిగినటువంటి తాలూకా స్థాయి,జిల్లాస్థాయి ఉద్యమ కార్యచరణ విజయవంతం చేసినందుకు ఈ జిల్లాలో ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షన్లు అందరికీ ఏపీజేఏసీ నెల్లూరు జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి ఏ విధమైన పిలుపులేదు కనుక అత్యంత ఉత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే సదస్సును జయప్రదం చేయాలని పాత్రికేయులు ద్వారా కోరడం జరి గింది.అదేవిధంగా న్యాయంగా రావలిసినటువంటి 30శాతం మధ్యంతర భృతి(ఐ.ఆర్) ను మంజూరు చేయాలని,పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డి.ఏలు తక్షణమే విడుదల చేయాలని, డి.ఉలో 90శాతం తక్షణమే చెల్లించాలి.గతంలో రావాల్సిన పిఎఫ్ ,ఏపిజిఎల్ఐ లోన్స్,క్రైమ్, ఎన్కామ్మెంట్,మెడికల్ రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి.ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యుగలరైజ్ చేస్తామని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.ఈ కాల యాపన సత్వరమే అర్డర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.పిఆర్‌సి ఖాతాలో వివిధ కేటగిరీ టలో వేతన క్రమరహిత్యాలను సరిచేయాలని గతం లో వైద్యపరంగా అనర్హులుగా ప్రకటింబడిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగం ఇవ్వాలని అదనపు ద్రవ్య ప్రయోజనాల సదుపాయం గతంలో నిబంధనల ప్రకారం ఉంది.ఈ విధంగా వారి డిమాండ్లను ముఖ్యంగా సంస్థలో పాతబడిపోయినటువంటి బస్సుల స్థానంలో 3వేల కొత్తబస్సులు కూడా తీసుకుని రావాలని డిమాండ్ చేశారు.అతేకాకుండా ఇంకా 49డిమాండ్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్,కో.చైర్మన్ ఏపీ జెఎసి,చంద్రశేఖర్,కో-చైర్మన్ సేవానాయక్ అదేవి ధంగా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం



**అల్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం అల్లూరు మండల వైసిపి పార్టీ కార్యాలయంలో బుధవారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఆ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరిస్తూ మేము మంచి చేశాం కాబట్టే మాకు ఓట్లు వేయాలని అభ్యర్ధించాలన్నారు. అలాగే వాలంటీర్ల ద్వారా సచివాలయాలలో పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసింది జగనన్న ప్రభుత్వమని తెలిపారు. నూటికి 99 శాతం ఇచ్చిన హామీలను జగనన్న ప్రభుత్వం అమలు చేసిందని కార్యకర్తలు ధైర్యంగా ప్రజలకు తెలియజేసి జగనన్నను ముఖ్యమంత్రిగా, నన్ను కావలి ఎమ్మెల్యేగా తిరిగి గెలిపించే విధంగా కార్యకర్తలు సైనికులకుగా పనిచేయాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ మాట ఇచ్చాడంటే మడమ తిప్పని నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. నా సొంత మండ లమైన అల్లూరు మండలంలో వైసిపికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. బిసిలు, ఎస్సీలను రాజ్యసభ సభ్యులుగా నియమించింది జగన్మోహన్‌రెడ్డేనని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించినందున ఓట్లు అడిగే హక్కు వైసిపికి వుందని రాబోయే రోజులలో జగనన్న ముఖ్యమంత్రిగా, ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్యేగా తిరిగి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అల్లూరు మండల వైసిపి కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, రూరల్ కన్వీనర్ బీద రమేష్‌యాదవ్, వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, కొండూరు అనిల్‌బాబు, దేవరాల సుబ్రమణ్యం, నగళ్ళ శ్రీని వాస కిరణ్, బత్తల మోహన్‌రెడ్డి, బత్తల భక్తవత్స లరెడ్డి,షేక్ ఉస్మాన్ షరీఫ్, కరీముల్లాషా ఖాదర్, చెంతాటి కరుణాకర్, పవన్‌కుమార్‌రెడ్డి, పెనుమల్లి ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, అల్లూరు మండలంలోని సర్పంచ్‌లు, కార్య కర్తలు, జగన్మోహన్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## అరాచక పరిస్థితులపై గవర్నర్ స్పందించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర వ్యాప్తంగా మీడియా, ప్రజలపై వైసీపీ, జగన్‌మో హన్‌రెడ్డి చేయిస్తున్న కుట్రపూరిత, అరాచకదా డుల పై గవర్నర్, ఎన్నికల కమిషన్ అధికారులు స్పం దించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. బుధవారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖ రులతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ అధికారం లోకి వచ్చిన నాటినుంచి శాంతిభద్రతలు కరువైయ్యా యన్నాడు. ప్రతిపక్షనేతలు, మీడియా ప్రతినిధులపై వరుస దాడులు చేయడం దురదృష్టకరమన్నాడు. రాప్తాడు, కర్నూలులో ఈ నాడు కార్యాలయంపై దాడి చేయడంతోపాటు, మద్దికెరలో ఒ సంస్థకు చెందిన ఫోటోగ్రాఫర్‌పై వైసీపీ మూకలు దాడి చేయడం నియంతృత్వపాలనకు నిదర్శనమన్నాడు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని, దీనిపై వెంటనే గవర్నర్‌తోపాటు, ఈసీ అధికారులు కూడా జోక్యం చేసుకోవాలన్నాడు.

## ఓటరు జాబితాలోని ఆభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త** ఓటర్ల జాబితాకు సంబంధించి ఫిర్యాదులను ఎన్నికల సం ఘం నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హరినారాయణన్ అన్నారు.కలెక్టరేట్లోని తన ఛాంబ ర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులతో బుధవారం కలెక్టర్ సమావేశం నిర్వ హిం చారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని కల కమిషన్ ఆదేశాల ప్రకారం ఫామ్స్ అన్ని జాగ్ర త్తగా నిబంధనల ప్రకారం పరిష్క రిస్తున్నామ న్నారు.సమావేశంలో రాజకీయపార్టీల ప్రతినిధు లు, సూచించిన ఓటరు జాబితాలోని అభ్యంతరాలను వెంటనే పరిష్కరించి వారికి తెలియజేస్తు న్నా మన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 19,18,315మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని కలెక్టర్ చెప్పారు.జిలా లో 8 నియోజకవర్గాల పరిధిలోని 2317పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో బిఎల్‌వోలు, సూపర్వైజర్లు ,నియమించినట్లు చెప్పారు. 1662ఫామ్ 6లు ,1748ఫామ్ 7ఉల,423ఫామ్8లు, ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని,వీటిని సకాలంలో పరిష్క రించేందుకు చర్యలు చేపట్టామన్నా రు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్‌లెవల్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరార.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న,వైయస్సార్‌సీపీకి చెందిన మురళీధర్‌రెడ్డి,సి.నారాయణ,టిడిపికి చెందిన హరికృష్ణ,రసూల్,కాంగ్రెస్ పార్టీకి చెందిన బాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి అమానుషం



**సైదాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం అమానుషమని సైదాపురం మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ అనురాధకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై, అదే విధంగా ఈనాడు కార్యాలయంపై కొంత మంది రౌడీమూకలు దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని వారు తెలిపారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, పాలక ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరిస్తున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం సరైంది కాదని వారు తెలిపారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌వి కండ్రికలో వైద్యశిబిరాన్ని పరిశీలించి డిఎంఅండ్ హెచ్ఒ



**చేజర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలం నూతక్కవారి కండ్రిక గ్రామంలో ప్రజలకు ఇటీవల జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో 3 వరోజు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. డిఎంఅండ్‌హెచ్ఒ పెంచలయ్య మాట్లాడుతు గ్రామంలో దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని వైద్యశిబందికి సూచనలు చేశారు.గ్రామంలో ఉన్న పురాతన బావులు పూడ్చివేసేందుకు తగు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు తగు సూచనలు చేశారు.గ్రామంలో జ్వరాల బారిన పడినటువంటి వారి రక్త నమూనాలను పరీక్షలకు పంపించడం జరిగిందని మరో 2 రోజులలో రిపోర్టు రానున్నాయని జ్వరాలు ఎందుకు వస్తానయో రిపోర్టుద్వారా తెలుస్తుందని తెలియజేశారు. గ్రామస్తులకు ఆరోగ్యం పై సూచనలు సలహాలు అందించారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారులు నవీన్, జ్యోతి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం

**దుత్తలూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** దుత్తలూరు మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో సాయిప్రసాద్ నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మండలంలోని అధికారులు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో పలు ప్రభుత్వ శాఖ అధికారులు మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రణాళికల గురించి సవివరంగా తెలియచేశారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి,ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందడానికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని,ప్రజల సమస్యమీద వచ్చినప్పుడు వారి సమస్య వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అదికారులు చూడాలని తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటి నుండే ఎన్నికలకు సిద్దమవ్వాలని 2024లో మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేవరకు కష్టపడాలని,ఏ నాయకులు నిరూత్సహపడవద్దని,పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్తని,నాయకుడిని మరచిపోయేది లేదని, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే వారిగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మవారిపాలెం సొసైటీ అధ్యక్షులు తుమ్మల వెంగయ్య,నందిపాడు సొసైటీ అధ్యక్షులు మండ్ల శివ,అన్నిశాఖల అధికారులు, మండలంలోని సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భీమవరం నుంచి టిడిపిలోకి వలసలు



**ఉలవపాడు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం భీమవరం ఎస్సీ కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజల్ని దోచుకుంటున్న ఈ దుర్మార్గపు పాలన మాకొద్దని,అభివృద్ధి చేసే తెలుగుదేశం పరిపాలన కావాలని,అందుకోసమే వైసీపీకి గుడ్‌బై చెప్పామని కొత్తగా పార్టీలో చేరినవారు చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు.పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని,మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను నేరుగా కలవచ్చునని,మీ అందరికీ అండగా ఉంటానని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,గ్రామపార్టీ అధ్యక్షులు జాజుల రవి,యూనిట్ ఇంచార్జ్ గణపతిరాజు,స్థానిక నాయకులు చరుతోటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కేసవరపు లక్ష్మణ్,గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై, పత్రికా కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం



**కావలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జర్నలిస్టులపై, పత్రికల కార్యాలయాలపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలులో ఓ పత్రిక కార్యాలయంపై వైసిపి మూకలు దాడులు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.నిజాలు రాస్తే కార్యాలయంపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. వైసిపి పాలనలో పత్రికా కార్యాలయాలపైన,జర్నలిస్టులపైన దాడులు చేయడం నిత్యకృత్యంగా మారిందన్నారు. నేతల అవినీతి, అక్రమాలు గురించి వాస్తవాలు రాస్తే జీర్ణించు కోలేకపోతున్నారన్నారు. పత్రికలపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. ఇటీవల కార్యాలయంపై, ఫోటోగ్రాఫర్‌పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ స్వయంప్రతిపత్తి కల్గిన మీడియా సంస్థలు, పత్రికా విలేకర్లపై పనిగట్టుకుని దాడులు చేస్తున్న వైసిపి నేతలపై ప్రోత్సహిస్తున్న తెరవెనుక శక్తులపై కఠిన చర్యలు గైకొనాలని కావ్య డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. త్వరలో ప్రజలు బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరికలు చేశారు. శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం అధికార పార్టీ గూండాయిజానికి నిదర్శనం...తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై జరిగిన హత్యాయత్నం అధికార పార్టీ గూండాయిజానికి నిదర్శనమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అధికార పార్టీ అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండాపోతుందన్నారు. శ్రీనివాసరెడ్డిని కత్తిపోట్లతో గాయపర్చారని, ఆయన పరిస్థితి ఆందోళనకరంగా వుందన్నారు. జగన్‌రెడ్డి దుష్టపాలన అంతమయ్యే రోజులు దగ్గరపడ్డాయన్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మేమంతా మీ వెంటే



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామ చేసిన నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వివిధ డివిజన్ల ఇన్‌ఛార్జీలు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలియజేశారు. 19వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతి ప్రియ, ఆమె భ ర్త మదన్‌కుమార్, 39వ డివిజన్ కార్పొరేటర్ సంగు నాగమణి, 48వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఇంతియాజ్, 52వ డివిజన్ కార్పొరేటర్ భర్త మొయినుద్దీన్, మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్, ఉదయగిరి నియోజకవర్గ నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి, జిల్లాలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు ఆయనకు మద్దతు తెలిపారు.

## 5వ వార్డు వైసిపి నేత కాటా శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరిక



**కావలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 5వ వార్డు పాతవూరుకు చెందిన వైసిపి నాయకులు కాటా శ్రీనివాసులురెడ్డి, తదితరులు వైసిపిని వీడి టిడిపి పార్టీలో చేరారు. బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి నివాసంలో వారికి టిడిపి కండువలు కప్పి కావ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నివసించిన పాతవూరు నుంచి చేరికలు ప్రారంభమయ్యాయన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలన్న తపనతో తన వెంట నడుస్తూ సహకరిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## పోలంరెడ్డి నివాళులు



**కోవూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన టిడిపినాయకులు డాక్టర్ టి . అంకయ్య తండ్రి బుజ్జయ్య మృతి చెందారు.ఈ మేరకు బుదవారం ఆయన పార్థివదేహానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నాగరాజు, రవీంద్రరెడ్డి,ఆదిశేషారెడ్డి,శ్రీనివాసులురెడ్డి, కృష్ణ ప్రసాద్, వెంకట్ తదితరులున్నారు.

## కష్టాల్లో వెన్నంటే ఉంటా



**కందుకూరు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలో 26వ వార్డు తూర్పు వడ్డిపాలెం,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వెనుక ప్రాంతాల్లో బాబు షూరిటీ,భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రతి ఇంటి తలుపు తడుతూ,రాబోయే ఎన్నికల్లో తనకు సహకరించాలని,కష్టాల్లో వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చారు. పేద,మద్యతరగతి ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది.చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని,కేవలం సంక్షేమాన్ని చూసి కాదు,రాష్ట్ర పరిస్థితిని గమనించి ప్రనజలు ఈ సారి ఓటు వేయడం జరుగుతుందని నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను,వార్డు అధ్యక్షులు పాకల మాల్యాద్రి,కంచర్ల సుబ్బారావు,తన్నీరు సుధాకర్,తీరువల్లూరి కృష్ణ మాచారి,కొచ్చర్ల వెంకటేశ్వర్లు,వీరరాఘవులు,తన్నీరు మేఘనాథ్,చదలవాడ కొండయ్య,చిలకపాటి మధు, గోచిపాతల మోషే,రఫీ,వడ్డేళ్ల రవిచంద్ర,కూనం నరేంద్ర,రాయపాటి శ్రీనివాసరావు,రావి వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు,సలాం ,ఫిరోజ్, వేణు, విజయకుమార్ ,ప్రసాద్, శివ, రామ్మూర్తి, మమ్ముషా, ఇతరనాయకులు పాల్గొన్నారు.

## అల్లూరులో టిడిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం




**అల్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాలు నందు బుధవారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి టిడిపి ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బా నాయుడులు నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం వుందన్నారు. పార్టీ కష్టకాలంలో కార్యకర్తలు పార్టీ వెన్నంటి వుండి పనిచేస్తారని తెలిపారు. నా రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా అల్లూరు మండల టిడిపి కార్యకర్తలు నాకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారన్నారు.రాబోయే రోజులలో కావలి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిని మాలేపాటి సుబ్బానాయుడు సహకారంతో గెలిపించాలన్నారు. టిడిపి మినీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా, కావలిలో టిడిపి జెండా రెపరెపలాడే విధంగా పాటుపడాలన్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో సైకో ప్రభుత్వం పోవాలి, టిడిపి ప్రభుత్వం రావాలని కోరారు. చంద్రబాబును మళ్లీ సియంగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అల్లూరు మండల టిడిపి కార్యకర్తలకు అల్లూరు అల్లుడైన కావ్య కృష్ణారెడ్డిని కార్యకర్తలకు పరిచయం చేశారు.అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి నా విజయానికి సహకరించాలని కోరారు. బీద రవిచంద్ర, మాలేపాటిల సహకారంతో కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును, కావలి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. జగనన్నను ఇంటికి సాగనంపి మీ బిడ్డల భవిష్యత్ కొరకు చంద్రబాబును సియంగా చేసే వరకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏ కష్టం వచ్చినా మీకు అండగా వుంటానని కార్యకర్తలకు కావ్య భరోసా ఇచ్చారు. ముందుగా అల్లూరు గ్రామదేవతైన పోలేరమ్మని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల టిడిపి కన్వీనర్ బండి శ్రీనివాసులరెడ్డి, బీద గిరిధర్, పోలిశెట్టి, అలగర రమణయ్య, బిట్రగుంట వెంకట చైతన్య, రామిశెట్టి కృష్ణచైతన్య, నజీర్‌బాషా, చెంతాటి రాజశేఖర్‌బాబు, ఏగూరు శ్రీనివాసులు, గోళ్ల వెంకటేశ్వర్లు, అంబటి రాజేంద్ర, పలగాటి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వరరెడ్డి,అల్లూరు వెంకయ్య, అల్లూరు మండలంలోని టిడిపి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు,

## వీపీఆర్‌కు మద్దతుగా టీడీపీ నాయకులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ;**రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి రాజీనామ చేయడంతో టీడీపీ నాయకులు పెద్దఎత్తున ఆయనకు మద్దతు ఇచ్చేందుకు ఆయన నివాసానికి చేరుకున్నారు. పార్టీలకు అతీతంగా కష్టాల్లో ఉండే వారిని ఆదుకునే మనసున్న మంచి మనిషి సొంత నిధులతో జిల్లా ప్రజల దాహార్తిని తీర్చిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆయనను కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, మాజీ కార్పొరేటర్ రాజా నాయుడు, టీడీపీ మైనార్టీ నాయకులు, టీడీపీ రూరల్ నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకు కార్యకలాపాలపై కళాజాత నిర్వహణ



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండలంలోని చుండి మరియు పోలినేనిచెరువు గ్రామాల్లో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత నిర్వహించారు.భారతీయ స్టేట్‌బ్యాంకు వలేటివారిపాలెం బ్రాంచ్ మేనేజర్ కె.నరేష్ ఆధ్వర్యంలో ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్‌పై బ్యాంకులో ఉండే లావాదేవీలపై ముఖ్యంగా సామాజిక భద్రత, వివిధపథకాలు,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, జీవనజ్యోతి భీమా, అటల్ పించన్‌యోజన, నగదురహితలావాదేవీలు,సైబర్‌నేరాలపై పాటలు మాటలు మ్యూజిక్‌ద్వారా ప్రజలకు వివరించారు.జీరో అకౌంట్ గోల్డ్ లోన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేష్, డిప్యూటిమేనేజర్ పి.సుబ్బారావు, కళాజాత బృందం వినోద్ సింగర్ చిరంజీవి, మెజీషియన్, పొదుపు మహిళలుతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.
పాల్గొన్నారు.

## ఉలవపాడులో ఎయిడ్స్,టీబీపై కళాజాత ప్రదర్శన

**ఉలవపాడు,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ,శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థవారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం జిల్లా అధికారి గాలి స్వరూప్‌కుమార్ ఆధ్వర్యంలో ఉలవపాడు మండల కేంద్రంలోని భీమవరం బస్టాండ్ ఆవరణంలో బుధవారం కళాజాతర నాట్యమండలి శ్యామలాదేవి బృందంచే ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఆటపాటలతో నిర్వహించి అలాగే ఎయిడ్స్ ఎలా వస్తుంది,ఎలా రాదు,అనే విషయాలపై జాగ్రత్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరమల్లు రవీంద్ర,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీబీ పైన కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలలో అవగాహన కల్పించారు.

## ఉదయగిరి ప్రజల సేవలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్



**ఉదయగిరి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** ఉదయగిరి మండల కేంద్రంలోని మార్కెట్ వీధికి చెందిన తెలుగుదేశం కార్యకర్త సురేష్ తండ్రి ముచ్చుల సుబ్బరాయుడు మరణించిన విషయాన్ని స్థానిక ఉదయగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌కు తెలుపగా వెంటనే స్పందించిన ఆయన ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ ప్రతినిధుల,తెలుగుదేశంపార్టీ నాయకులు పులి సందాని,మాభాషా,ఉప్పుటూరి వెంకటయ్య,తుమ్మల కిరణ్,జల్సా యాదవ్,హరీష్ యాదవ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రత్నమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష ులు, విశ్రాంత అధ్యాపకులు యం. వి. ప్రసాదరావు ఆధ్వర్యంలో కావలి ఇందిరా నగర్‌లోని సర్వేపల్లి రాధాకృష్ణ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానో పాధ్యా యులు లక్ష్మయ్య అధ్యతన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాదర్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రముఖ సాహితీప్రియులు శ్రీకృష్ణదేవరాయులు భాషలన్నింటిలో తెలుగు భాష లెస్స అని చెప్పారన్నారు. తెలుగు భాష అమ్మ భాష అని తెలిపారు. అమ్మ బడి నుండే తెలుగు భాష రూపుదిద్దుకున్నది కనుక మనమందరం వ్యవహారిక భాష అయిన తెలుగులోనే మాట్లాడుకుందామన్నారు. పరిపాలన కూడా తెలుగులోనే చేయడానికి ప్రయత్నించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య మాట్లాడుతూ అమెరికా, యుకె వంటి దేశాలలో కూడా మాతృభాషలోనే విద్యా విధానం, ప్రభుత్వ పరిపాలన జరుగుతున్నాయన్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా మాతృ భాషలోనే విద్యాభ్యాసం, ప్రభుత్వ పరిపాలన జరిగితే బాగుంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాధరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలవెలబోయిన సామాజిక తనిఖీ ప్రజావేదిక



**తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రూ.12కోట్ల 13 లక్షలతో జాతీయ గ్రామీణ అభివృద్ధి పనులు తోటపల్లిగూడూరు ప్రజా వేదికలో డ్వామా పీడీ వెంకటరావు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి మహాత్మీగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి ఉపాధి హామీ పనులపై 17 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ద్వారా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ 99శాతం పనులు సంతృప్తిగా జరిగినట్లు వివరించారు. మరో శాతం రికార్డుల పని నిర్వహణ లోపం కారణమన్నారు. రూ.91వేల 55 రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. ప్రధానంగా సౌత్ ఆములూరు ఉపాధి హామీ పనుల రికార్డుల లోపాలపై గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను హెచ్చరించారు. రికవరి వసూలు చేయాల్సి వస్తుందన్నారు. మల్లిఖార్జునపురంలో ఓ రైతు ఉపాధి హామీ పనుల ద్వారా చేసిన కాలువను తన అవసరాల కోసం పూడ్చి వేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ రైతుకు నోటీసు జారీ చేయాలని సూచించారు. మొత్తం మీద ఆయా గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు పాల్గొనాల్సిన ప్రజావేదిక వెలవెలబోయి కేవలం అధికారుల వేదికగా మారడాన్ని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కౌసల్య, ఏపీవో సీహెచ్ శ్రీహరి, క్వాలిటీ కంట్రోల్ అధికారి వేణుగోపాల్, అంబుడ్స్ పర్సన్ వెంకటరెడ్డి, ఎస్ఆర్‌పీ వెంకయ్య, జడ్పీటీసీ శేషమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసులు నాయుడు, ఎంపీటీసీ రాయపు శ్రీనివాసులు, మండల ఉపాధి హామీ అధికారి అచ్చయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డికి ఘన నివాళులు



**సంగం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని బ్యారేజి వద్ద మేకపాటి గౌతంరెడ్డి విగ్రహం వద్ద దివంగత నేత మేక పాటి గౌతంరెడ్డి ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు కంఠాబ త్తిన రఘునారెడ్డి మాట్లాడుతు దివంగత నేత రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గా రా ష్ట్రానికి అనేక పరిశ్రములు తెచ్చే సమయంలో దురదృష్ట వశాత్తు ఆయన మృతి చెందడం చాలా భాదకరమని అన్నారు. ఆయన ప్రతి జిల్లాకు రెండు పరిశ్రమలు తేవాలని కలలు కన్నాడని అన్నారు. తెలుగుజాతి గర్వంచదగ్గ మంచి నాయకుడని ఆయన కొనియాడారు. ఆయన అడుగు జాడలలో తామంతా నడుస్తున్నామని చెప్పారు. 2024లో మేకపాటి విక్రమ్‌రెడ్డితో నడిచి ఆయనకు అత్యధిక మెజార్టీ తీసుకొని వస్తామని చెప్పారు. ఈ సందర్భంగా దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి కాంశ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సొసైటీ అద్యక్షులు పందిళ్ళపల్లి శివకుమార్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డి, రావుల ప్రసాద్‌గౌడ్, శివాలయం కన్వీనర్ రవీంద్రబాబు, సోషల్ మీడియా కన్వీనర్, వేణు, మహేష్, శివా, పట్టాభిరామిరెడ్డి, పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఓటు బదిలీకి ఫారం-8ను ఉపయోగించుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవరనగ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి వేరే నియోజకవర్గంలో గానీ, వేరే జిల్లాలో గానీ ఓటు ఉన్న వారు ఈ నియోజకవర్గానికి ఓటు బదిలీ చేసేందుకు ఫారం-8 ఉపయోగించుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఈఆర్‌వో ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మీ సేవ కేంద్రాలు, సీసీఎస్ సెంటర్ నిర్వాహకులు ఈ విధమైన బదిలీకి వెళ్లిన వారికి ఫారం-6 ద్వారా నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఈ విధంగా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ విధమైన కార్యక్రమాలను సంబంధిత నిర్వాహకులు చేపడితే అటువంటి నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు కొత్తగా ఎపిక్ కార్డు కోసం పోయిన వారు కూడా ఫారం -6లో కొత్త ఓటుకు దరఖాస్తు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి కార్యక్రమాలు చేపట్టిన వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయనే హెచ్చరించారు. ప్రజలు కూడా ఒక ప్రాంతం నుంచరి వేరే ప్రాంతానికి ఓటు మార్చుకోవాలంటే కేవలం ఫారం-8ను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** కోవూరు మండలం జగనన్న కాలనీలో లబ్ధిదారులకు చేపడుతున్న ఇళ్ల పట్టాలకు చేపడుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. కోవూరులోని గ్రామ సచివాలయం-1లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ ప్రక్రియ చేపడుతున్న గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి డిజిటల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, తదితరులు ఉన్నారు.

## మందా కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి
## ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నేతలు




**కావలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 26వ తేది కావలిలో పర్యటిస్తారని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్‌కృష్ణ మాదిగలు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలిగుంట ఏసుమాదిగ ఆధ్వర్యంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజకవర్గాలకు చెందిన మాదిగ సోదరులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఎంఎస్, విహెచ్‌పిఎస్, అనుబంధ సంస్థల మాదిగ సోదరులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. దాదాపు 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా పెట్టుకుని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నాం న్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ నెల 26వ తేది కావలిలో భవిష్యత్ కార్యాచరణపై విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. అందరు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, జిల్లా గౌరవాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్ల మాదిగ, జిల్లా సీనియర్ నేత చేవూరు కిరణ్ మాదిగ, మహిళా ఇన్‌చార్జ్ గేరా జానికి మాల, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగపట్ల సింహాద్రి, రామమోహన్, దర్శిగుంట వాసు, నియోజకవర్గ అధ్యక్షులు ఐమూరు మహేష్ మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నేత యద్దనపూడి రమణయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బి.మనోహర్, మండల అధ్యక్షులు డి.వినోద్, ఏసుపోగు నవీన్, పి.రాజ్‌కుమార్, మందా రసూల్, మందా అశోక్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పులతీగలపాడు గ్రామస్థులు



**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీలో సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని, వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీ పులతీగలపాడు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వేదాయపాలెంలోని సోమిరెడ్డి సొంత కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సోమిరెడ్డి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సోమిరెడ్డిని గెలిపించుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ విడుదలయితే టీడీపీలోకి మరింతగా పార్టీలో చేరతారన్నాడు.

## ఉదయగిరికి తరలి వెళ్ళిన వైసిపి నేతలు

**ఆత్మకూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలో బుధవారం జరిగిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ద్వితీయవర్ధంతి వేడుకలకు ఆత్మకూరు నియోజకవర్గం నుండి వైసిపి నాయకులు , మేకపాటి, గౌతంరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ,ఆత్మకూరు సచివాలయ జెజిఎస్ కన్వీనర్, వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు రూరల్ వైసిపి కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాథ్‌రెడ్డి , ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు ఉదయగిరి వెళుతూ నెల్లూరుపాళెంలోని దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉదయగిరికి తరలి వెళ్ళారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అద్భుతమైనది



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వవ్వేరులో జగనన్న ఆరోగ్య సురక్ష రెండోవిడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలన్న మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమె తెలిపారు. అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఈకార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని ఆమె తెలిపారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం పేదలకు ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 19 వవార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి లలితారెడ్డి, వైసిపినాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సిమెంట్‌రోడ్డు నిర్మాణం



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 5 వవార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షేక్ .షాహుల్ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో 5 లక్షలు ఎంపి నిదులతో రోడ్డు నిర్మాణాం చేస్తున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో 5 వవార్డులో మరెన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసిపి నాయకులున్నారు.

## ఉదయగిరికి తరలి వెళ్ళిన మేకపాటి అభిమానులు

**మర్రిపాడు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 2వ వర్ధంతి వేడుకలను ఉదయగిరిలో బుధవారం నిర్వహించారు. మర్రిపాడు మండలం నుండి మేకపాటి అభిమానులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, గౌతంరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. గౌతంరెడ్డి ఘాట్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తిలకించారు. గౌతంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన మర్రిపాడులో గౌతంరెడ్డి విగ్రహానికి , చిలకపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మండల వైసిపి నాయకులు ,మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు మర్రిపాడులోను, మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జెజిఎస్ కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు చిలకపాడులోను గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నూతన విధానంలో బోధన సాగాలి



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫిజికల్ డైరెక్టర్లు మాట్లాడుతూ వ్యాయామ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ఆరోగ్య విద్య, వ్యాయామ విద్యపై నూతన విధానంలో బోధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలో వ్యాయామ ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి భవిష్యత్తులో వారు మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తగు సలహాలు, సూచనలు ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళాజాత ద్వారా ఐసీడీఎస్ కార్యక్రమాలు



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** ప్రభుత్వం అంగన్‌వాడీ శాఖ ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పలు రకాల సేవలపై కళాజాత కార్యక్రమాల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. కోవూరు మండలంలోని చెర్లో గాంధీ సంఘం, పోతిరెడ్డిపాలెం, వేగూరు రామాపురం గ్రామాల్లో ఐసీడీఎస్ శాఖ ద్వారా ఈ కళాజాత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించారు. ఈ కళాజాత బృందం సభ్యులు ఐసీడీఎస్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, కార్యక్రమాలు, బాల్య వివాహాల చట్టాలపై పాటల రూపంలో లయబద్ధంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్న, ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## పంచాయితీ అక్రమాలు ప్రశ్నించినందుకే తప్పుడు కేసులు



**రాపూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** రాపూరు పంచాయితీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకే తమపై సిబ్బందితో తప్పుడుకేసులు పెడుతున్నారని రాపూరు మండల కోఆప్షన్ సయ్యద్, అక్బర్‌లు తెలిపారు. బుదవారం వారు రాపూరు యంపీడీఓగంగయ్యకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. తాము పంచాయితీలో పారిశుద్యం లేకపోవడం, కాలువలు శుభ్రపరచ పోవడం, పంచాయితీలో నిధుల దుర్వినియోగంపై జగనన్నకు చెపుదాంతో పాటు, స్పందనలో అర్జీలుఇవ్వడంతో వాటిని కప్పి పుచ్చుకునేందుకు గతంలో ఎన్నడూ లేని విదంగా తమపై తప్పుడు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు పెట్టించినట్లు వారు తెలిపారు. దినిపై తాము జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినందనీయమైనవి

**రాపూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలకు వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినంధనీయమని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. బుదవారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో వాలంటీర్లకు వందనం కార్యక్రమంనిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గోన్న రాంకుమార్ రెడ్డి వాలంటీర్లకు సేవా రత్న, సేవమిత్ర పురస్కారాలనుఆందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ సేవలను ప్రజలకు ఆందజేసేందుకు ప్రవేశపెట్టినవాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆధర్శంగా నిలుస్తుందన్నారు. కరోనా కష్టకాలంలో వ్యాధికి భయపడి లాక్‌డౌన్ వున్నసమయంలో వారు అందించిన సేవలను పలు రాష్ట్రాలు ప్రశంచియాన్నారు. ప్రభుత్వంలో అమలు అవుతున్న అన్నిసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను లంచాలకు తావు లేకుండా ప్రజలకు వారి ఇంటి వద్దనే ఈ సేవలు అన్నివాలంటీర్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి వాలంటీర్ వ్యవస్థను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామంటూప్రతిపక్ష పార్టీలు అంటున్నాయని తెలిపారు. వాలటీర్లు ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నపథకాలను గూర్చి వివరించి మరో మారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వుండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో యంపీడీఓ గంగయ్య, తహశిల్దార్ వెంకటస్వామి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, యంపీటీసిఏటూరు గౌరి, మండల పార్టీ కన్వీనర్ పాపకన్ను దయాకర్ రెడ్డి, మాజీ ఏయంసీ చైర్మన్ పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిన పట్టాభి రామి రెడ్డి, నెల్లూరు రవీంద్రా రెడ్డి, తిరుపతి జిల్లా వైసిపి మైనారిటీ కార్యదర్శి డాక్టర్ షేక్ ఖాధర్ బాషా, నాయకులు మేడా సునీల్ కుమార్ రెడ్డి, బొద్దు మధుసూధన్ రెడ్డి, సత్తుపెంచల స్వామి, గోర్ల కొండయ్య, దుగ్గిరెడ్డి నారసింహ రెడ్డి, నెల్లూరు శివకుమార్ రెడ్డి, కొప్పల లీలా మోహన్ రెడ్డి, కొండూరు రమేష్ రెడ్డి, కొండ్లపూడి రవి, యం.సంజీవ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మాలేపాటి గోపాల్ రెడ్డి, కేతా సుబ్బారెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి, బొమ్మిరెడ్డి రమణా రెడ్డి, బత్తిన సంజీవ రెడ్డి, భూపతి జయరామయ్య, మాదమాలపిచ్చి రెడ్డి, డమ్మాయి రమణయ్య, మస్తాన్, బాబు, పిల్లి వెంకటేశ్వర్లు, ఏటూరు రమణా రెడ్డి, మతకాల నరసయ్య, కయ్యూరు మురళీమోహన్ రెడ్డి, ఏటూరు మురళీమోహన్ రెడ్డి, ఏటూరు విజయశేఖర్ రెడ్డి, తలుపూరు రాఘవ రెడ్డి, వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి, పెరిమిడి శ్రీధర్ రెడ్డి, పోలయ్య, పుట్టంరెడ్డి క్రిష్టా రెడ్డి, మహేష్, వై రమణా రెడ్డి, పలువురు యంపీటీసిలు, పలు గ్రామల సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వున్నారు.

## బీసీలపై దాడులు...నోరుమెదపని అనిల్



**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్రవ్యాప్తం, జిల్లావ్యాప్తంగా బీసీలపై దాడులు జరుగుతున్నా నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ ఒక బీసీ అయిఉండి నోరుమెదపకపోవడం దుర్మార్గమని జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీసెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు విమర్శించాడు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కప్పిర శ్రీనివాసులు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్‌కుమార్ అధికాప పార్టీ ఎమ్మెల్యేగా బీసీల ఓట్లతో గెలిచి, ఆ బీసీలనే విస్మరించిన ద్రోహి అని మండిపడ్డాడు. వైసీపీ బీసీలపై చేస్తున్న అరాచకాలపై జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించలేని అనిల్, నగర ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం మనం చేసుకున్న ధౌర్భాగ్యమన్నాడు. టీడీపీ హయాంలో తప్పితే నగరంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఇది జగమెరిగిన సత్యమన్నాడు. నగరంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ చేసిన అభివృద్ధిలో 10శాతం కూడా అనిల్ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత చేసిన దాఖలాలేలేవని శ్రీనివాసులు వివరించాడు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్ళించిన పట్టించుకోకపోవడం దారుణమన్నాడు. అభివృద్ధిపరంగా కాని, దోపిడీపరంగా కాని నిరూపించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన సవాల్ విసిరాడు. ఈ సమావేశంలో కొండూరు పాల్‌శెట్టి, గంధం అంకయ్య, బాబుగౌడ్, జ్ఞానేంద్ర, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## టాయిలెట్‌ల నిర్మాణానికి కాకర్ల విరాళం



**వింజమూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త :** వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక టాయిలెట్‌ల నిర్మాణానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ లక్షరూపాయలను విరాళంగా అందజేశారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మన్నెం మధుసూధన్‌రెడ్డి పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్యకు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ టాయిలెట్‌ల నిర్మాణానికి లక్షరూపాయలు విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. పాఠశాలలో బాలికలకు సరిపడినన్ని టాయిలెట్‌లు లేకపోవడంతో కొంతమేర విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం నిర్మాణం చేపట్టిన టాయిలెట్‌లు పూర్తయితే విద్యార్థులకు పూర్తిస్థాయి టాయిలెట్‌ల కొరత తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పత్రిక కార్యాలయాలు, కెమెరామెన్లపై దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి



**బిట్రగుంట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఓ దినపత్రిక కార్యాలయంపైన, అనంతపురం జిల్లాలో ఓ బహిరంగ సభలో ఓ మీడియా కెమెరామెన్‌పై దాడి చేయడాన్ని దళిత సంఘర్షణ సమితి తీవ్రంగా ఖండించింది. బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం పత్రికా కార్యాలయాలపై, కెమెరామెన్‌పై దాడిని నిరసిస్తూ దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు జరగడమే కాకుండా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాపై దాడి తీవ్రంగా ఖండించారు. అనంతరం ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఉపతహశీల్దార్ జులియాబాయికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సాధు ప్రసాద్, ఆత్మకూరు తేజ, బత్తిన ఆనందం, అంచిపాక రత్నం తదితరులు పాల్గొన్నారు,

## కావలిలో రామిరెడ్డి హ్యాట్రిక్ విజయం తథ్యం



**బిట్రగుంట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుంచి వైసిపి తరపున ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మూడోసారి విజయం సాధించనున్నట్లు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన బోగోలులో బుధవారం వైసిపి పార్టీ నేతలు, అనుబంధ విభాగాల అధిపతులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో 99 శాతం అమలు చేసి ప్రజల మన్ననల పొందిన పార్టీలో అభ్యర్థుల గెలుపు సునాయసంగా, ఏకపక్షంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. తాను టిడిపిలో కంటే బిసి కులానికి చెందిన తనకు రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చి గౌరవించారన్నారు. నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ మెజార్టీ రానున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నేతలు కూడా సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి విజయానికి తోడ్పడితే రానున్న ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి రామిరెడ్డికి సముచిత పదవి ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడినట్లవుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వలసవాదులకు కాలం చెల్లిందని వారి నాయకత్వాన్ని ప్రజలు బలపర్చరు, హర్షించరన్నారు. లేనిపోని అభాండాలు వేసి అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడిన ప్రతిపక్ష పార్టీకి ప్రజలు ఓటర్లు చుక్కలు చూపిస్తారన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మోటార్ ర్యాలీలో మోటార్‌సైకిల్ నడుపుతూ కార్యకర్తలను, నాయకులను ఉత్సాహపరిచారు. తొలుత బోగోలులో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్ యాదవ్, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బియంఆర్... బోగోలు మాజీ సర్పంచ్, సీనియర్ వైసిపి నేత తూపిరి పెంచలయ్య కుటుంబాన్ని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ బుధవారం పరామర్శించారు. ఇటీవల పెంచలయ్య అకాల మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతి పూజ



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులు సరస్వతి చిత్రపటానికి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడు తూ పదవ తరగతి అనేది విద్యార్థి జీవి తానికి పునాది వంటిదన్నారు. ఈ సమయంలోనే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు దాతల సహకారంతో పారితోషకాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

## సరస్వతి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



**కోవూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పచ్చి పాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా సుమారు 4 లక్షల వ్యయంతో సరస్వతి విగ్రహం మందిరం ఏర్పాటుకు ట్రస్టు చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వారి సోదరుడు పచ్చిపాల మల్లికార్జునరెడ్డిలు స్థల పరిశీలన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా వారు ఏ ప్రాంతంలో అయితే విగ్ర హం ఏర్పాటుకు అనువుగ ఉంటుందో ఆ ప్రాంతాన్ని వారు పరిశీలన చేపట్టారు. ఈ నెల 24వ తేది విగ్రహం ఏర్పాటుకు సంబంధించి పూజా కార్యక్రమం నిర్వహించేలా ఈ సంద ర్భంగా వారు చర్చించుకున్నారు. విగ్రహాన్ని కూడా ఆళ్లగడ్డ నుంచి తీసుకువచ్చేలా అన్ని చర్యలు కూడా తీసు కోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, పీఆర్‌కేఆర్ గ్రూప్ సభ్యులు శేఖర్‌స్వామి, జగదీష్ , శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## వీపిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిధర్‌రెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త–వైద్యం** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీకి రాజీనామా ప్రకటించిన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి బుధవారం నగరంలోని మినిబైపాస్‌రోడ్డులో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి, ప్రభాకర్‌రెడ్డికి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించాడు.

## చెక్కుల్ని పంపిణీ చేసిన బీద, ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో పలువురికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు చెక్కులు అందజేశారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెంకు చెందిన నారి సుమలతకు 10 లక్షల 14 వేల రూపాయలు, అల్లూరు మండలం పురిణి గ్రామానికి చెందిన గండవరపు విజయమ్మకు లక్షా 75 వేల రూపాయలు చెక్కుల్ని అందజేశారు. ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్, వైసిపి నేతలు జంపాని రాఘవులు, పందిటి కామరాజు, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూకనపల్లిలో శ్రీసీతారామ మందిరంకి భూమి పూజ



**కలువాయి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** మండలంలోని నూకనపల్లి గ్రామంలో శ్రీసీతారామ మందిరంకు భూమి పూజా కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆద్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూజా కార్యక్రమాలలో గణపతి, నవగ్రహ, మహాలక్ష్మీ హోమాలను నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకంతోపాటు విశేష పూజలను పొరోహితులు సుబ్రమణ్యంశర్మ, నాగభూషణం శర్మలు నిర్వహించారు. గ్రామంలో గతంలో ఉన్న శ్రీసీతారామ మందిరం పునర్నిర్మాణం నిర్వహించే క్రమంలో అదే ప్రదేశంలో నూతన ఆలయానికి శ్రీకారం చుట్టడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. స్వామి వారి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడంతో గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామం మొత్తం రామనామ స్మరణతో మారు మ్రోగింది.

## ప్రశ్నించే గళం వింటే జగన్‌కి భయం



**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త–వైద్యం** అధికారపార్టీ నేత జగన్‌మోహన్‌రెడ్డికి ప్రశ్నించే గొంతంటే భయమని అందుకే మీడియాపై కూడా దాడులు చేయిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ మండిపడ్డాడు. బుధవారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్‌అజీజ్ నివాసంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిదాడులు చేయించినా ప్రశ్నించే గొంతుని ఆపాలేరన్నాడు. ప్రజలు, ప్రతిక్షం అంటే జగన్‌కి భయమన్నాడు. ఆయన భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే మీడియాపై దాడులు చేయిస్తున్నాడని ఆయన ఆరోపించాడు. రానున్న ఎన్నికల్లో ఓటమిలు కావడం ఖాయమని అబ్దుల్‌అజీజ్ అన్నాడు.

కీలకపాత్ర పోషిస్తున్న మీడియాపై దాడి హేయం ప్రజాస్వామ్యంలో మీడియా ఎంతో కీలకమైనదని, అలాంటి మీడియాపై దాడులు చేయించడం అత్యంత హేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించాడు. బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు సభలో జగన్ ప్రసంగిస్తున్న సమయంలో ఒక ఫోటోగ్రాఫర్‌పై దాడి చెయ్యడం దారుణమన్నాడు. చంద్రబాబు హయాంలో జర్నలిస్టులపై దాడి జరిగిన సంఘటన అనేదేలేదన్నాడు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మాపార్టీ మీద ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, ఏనాడూ ఇలాంటి దాడులకు తెగబడలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టి సత్యనాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, కాకర్ల తిరుమలనాయుడు, ప్రశాంత్ కప్పిర శ్రీనివాసులు తదతరులు పాల్గొన్నాడు.

## ప్రతిఒక్కరికి తగు ప్రాధాన్యతని ఇస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త–వైద్యం** టీడీపీలో చేరిన ప్రతిఒక్కరికి తగు ప్రాధాన్యతను కల్పిస్తానని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నాడు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజనుకు చెందిన ఒగూరుపాడు, కిచ్చరగుంట గిరిజన కాలనీకి చెందిన స్థానికులు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు వైసీపీపై వ్యతిరేకతతో, చంద్రబాబు సీఎం కావాలనే ఆకాంక్షతతో టీడీపీలో చేరుతున్నారని తెలిపాడు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రఘు, బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్‌నాయుడు, శ్రీధర్‌రెడ్డి, తోట హరి, శ్రీనివాసులు, ఉప్పల సంజీవయ్య, శివ, రెహ్మత్, అజయ్, నాగేశ్వరరావు, వంశీ, మనోహర్, కే వెంకటేశ్వర్లు, నాగరాజు, నవీన్, ప్రకాష్, ఉమామహేశ్వరరావు, టి రమేష్, రాంబాబు, వి వెంకయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సిఎంఏ ఫలితాల్లో జెనెక్స్ విద్యార్థుల విజయ ధుంధుబి



**నెల్లూరు, ఫిబ్రవరి21 ప్రభాతవార్త–విద్య** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన జాతీయస్థాయియ సిఎంఏ ఫలితాల్లో నగరంలోని స్థానిక హరనాథపురంలో జెనెక్స్ విజన్ అకాడమీ విద్యార్థులు ఆలిండియా లో 10 ర్యాంకులు సాధించిన విజయదుంధుబి మోగించారు. ఎం.విష్ణు ప్రణీత 504 మార్కులతో జాతీయస్థాయిలో 15వ ర్యాంకు సాధించి సత్తా చాటింది. అలాగే కె.చిన్ననారాయణమ్మ 467మార్కులతో 41ర్యాంకు, ఎస్‌కె.కౌసర్ 462మార్కులతో 46వ ర్యాంకు, ఎం.చంద్రకుమార్ 457 మార్కులతో 48వ ర్యాంకులు సాదించి విజయకేతనం ఎగుర వేశారు. అలాగే సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో జాతీయస్థాయిలో కె.జాన్ జయకుమార్ 586మార్కులతో 5వ ర్యాంకు కైవశం చేసుకుని ప్రతిభ కనపరిచారు. అలాగే ఎస్‌కే.మోహవిష్ 550మార్కులతో 19వ ర్యాంకు, కే.శ్రావణి 547మార్కులతో 22వ ర్యాంకు, పి.శ్రీనివాసన్ ఉదయన్ 527మార్కులతో 32వ ర్యాంకు, పి.పావని 442మార్కులతో 39వ ర్యాంకు, వి.షెర్లీ 511 మార్కులతో 44వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జెనెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావు లు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయి ఫలితాల్లో ఉత్తమంగా నిలువటం గర్వకారణమన్నారు. సిఎంఏ ఫలితాల్లో రెండుగ్రూపుల్లో 32 మందికి పైగా విద్యార్థులు ఉతీర్ణత సాదించారని, ఒక గ్రూపులో 19మంది ఉన్నారన్నారు. అలాగే సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో కూడా తమ ప్రభంజనం పునరావృతం అయిందని, రెండు గ్రూపుల్లో 64మంది ఉతీర్ణతను సాధించటం సంతోషదాయకమన్నారు. మరో రెండు వారాల్లో ఐసిఎంఏఐ ప్రాంగణ ఎంపికలను నిర్వహించనున్నామని తెలిపారు. ఇంతటి ఘన విజయాలు సాధించేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోనలో మంత్రి కాకాణీతో నేదురుమల్లి ప్రత్యేక పూజలు



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి21ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని బుధవారం తిరుపతిజిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.విజయ సాగర్ బాబు ఆలయ మర్యాదలతో నేదురుమల్లికి స్వాగతం పలికారు. అనంతరం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్ల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు, అర్చక స్వాములు వేదమంత్రాలతో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి ఆశీర్వచనాలు అందజేసి, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలనుఅందజేశారు. వీరి వెంట వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడి, మాజీ పాలకమండలి సభ్యుడు నెల్లూరు శివకుమార్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా, నాయకులు బొడ్డు మదుసూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహారెడ్డి, కొప్పల లీలా మోహన్ రెడ్డి, మాలేపాటి గోపాల్ రెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి, బొమ్మిరెడ్డిరమణా రెడ్డి, భూపతి జయరామయ్య, పిల్లి వెంకటేశ్వర్లు, భూపతి జయరామయ్య, కయ్యూరు మురళీమోహన్‌రెడ్డి, వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి, ఎలిమినేటి రమణా రెడ్డి, కలువాయి జడ్‌పిటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు రామయ్య స్వామి తదితరులున్నారు.

## తెలుగుబాషా సేవా పురస్కారం అందుకున్న చీదరాల చెన్నయ్య



**బుచ్చి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదిరాల చెన్నయ్య అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని లొయెల కళాశాల లో జరిగిన సేవాపురస్కారాల కార్యక్రమంలో ఆయన తెలుగు భాషా సేవా పురస్కారం అందుకున్నారు. పినా కిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్టు మరియు ఆంధ్ర లొయెల కళాశాల సంయుక్తగా నిర్వహించిన తెలుగుభాషా పురస్కారాలలో కార్యక్రమంలో చీదిరాల పుంస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి మెమోంటో అందజేస్తున్నారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా వేముల హజరత్తయ్య వ్యవహారించారు. డాక్టర్ సమరం తెలుగుభాషాష యొక్క గొప్పతనం గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫే ర్ అసోసియేషన్ అద్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, డాక్టర్ కోలాశేఖర్, కిరణ్‌కుమార్, రాయప్ప, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడమే తమ లక్ష్యం



**కావలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకే జనవి జ్ఞాన వేదిక (జెవివి) ప్రతి ఏట కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెవివి ఆధ్వర్యం లో బుధవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో సైన్స్ ఎగ్జిబిషన్ (వైజ్ఞానిక ప్రదర్శన) నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ మాట్లాడారు. విద్యా ర్థులలో సైంటిఫిక్ టెంపర్ పెంపొందించేందుకు గత వారం రోజులుగా వ్యాసరచన, వక్తృత్వ, చిత్ర లేఖనం, సందేశాత్మక పాటలు, నృత్యాలు, క్విజ్ పోటీలు జరిపామన్నారు. అందులో భాగంగా నేడు వైజ్ఞా నిక ప్రదర్శన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జూనియర్ విభాగం నుండి 20 పాఠశాలల విద్యార్థులు, సీనియర్ విభాగం నుండి 20 పాఠశాలల విద్యార్థులకు సంబంధించి 130 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులలో మూఢ నమ్మకాల్ని పారదోలి శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు సైన్స్ వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ పోటీల ఫలితాలను ఈ నెల 23వ తేది సంబంధిత పాఠశాలలకు పంపిస్తామన్నారు. 28వ తేది సాయంత్రం 3 గంటలకు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎస్.కె.ఖాదర్‌బాషా, విశ్రాంత డైట్ అధ్యాపకులు రామమూర్తి, కార్యవర్గ సభ్యులు టి.కల్లయ్య, కె.జాన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబసభ్యుల అశ్రునివాళుల మధ్య మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్థంతి వేడుకలు



**ఉదయగిరి, ఫిబ్రవరి21, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి వ్యవసాయ కళాశాల ఆవరణంలో ఆత్మకూరు శాసనసభ్యులు, మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి 2వ వర్ధంతి వేడుకలను మేకపాటి కుటుంబసభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఏర్పాట్లను చేసి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్ధంతి వేడుకలకు రెండు నియోజకవర్గాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి మేకపాటి కుటుంసభ్యులు, అసురినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీపార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తన కుమారుడి గురించి తలుచుకుని కన్నీటిపర్యంతమైయ్యారు. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే శాసనసభ్యుడిగా, మంత్రిగా ఉన్నతస్థానాలను అధిరోహిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఆపద్బాంధవుడిగా ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్న గౌతమ్‌రెడ్డి మనమధ్య లేకపోవడం మా కుటుంబసభ్యులతో పాటు రెండు నియోజకవర్గ ప్రజలు కూడా ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కొన్నిరోజుల్లో మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతి వనాన్ని దాదాపు 7కోట్ల రూపాయలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అలాగే మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతి వనాన్ని కుటుంబసభ్యుల సమక్షంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య శంకుస్థాపన చేశారు. మేకపాటి వ్యవసాయ కళాశాల గేటు ముందు భాగంగా ప్రభుత్వ కళాశాల యాజమాన్యం అంగీకారంతో మేకపాటి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా ఏర్పాట్లు చేసిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వారి కుటుంబసభ్యులు ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ సాధరంగా ఆహ్వానించారు. ముఖ్యంగా వచ్చిన ప్రతి మహిళను సన్మానించి వారికి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చేసిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ మేకపాటి గౌతమ్‌రెడ్డి లాంటి అజాత శత్రువుని, ప్రజలతో మమేకమైయ్యే నాయకుడిని ఇంతవరకు చూడలేదని, ఆయన చేసిన సేవలు, ఆయనను కలకాలం ప్రజల గుండెల్లో జీవించే విధంగా గుర్తిండిపోతాయని ఆయన దూరమైయ్యారని ప్రతిఒక్కరూ అనుకోవడంలేదని, ఆయన చూపిన ప్రేమానురాగాలు ప్రజలకు కలకాలం గుర్తిండిపోతాయని తెలిపారు. ఈకార్యక్రమానికి వచ్చిన ప్రజలు మేకపాటి గౌతమ్‌రెడ్డి అమర్‌రహే, మేకపాటి కుటుంబం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్ర మం ఆద్యాంతం సాంస్కృతిక కార్యక్రమాలతో పం డితుల ప్రవచనాలతో, సభకు హాజరైన వారిని అల రించేలా భరత నాట్యం లాంటి కార్యక్రమాలతో కొన సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటాన్ని చూసి తీవ్ర ఆవేదనకు గురైయ్యారు. ఆయన తమ మధ్యన లేదనే నిజం కలగా ఉందని, ఇప్పటికీ నమ్మలేకపోతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేకపాటి కుటుం బసభ్యుల రాజగోపాల్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి, ఆత్మ కూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, కుటుంబస భ్యులు తదితరులు పాల్గొన్నారు.

